


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 251 | శుక్రవారం 12- సెప్టెంబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## ఎన్ని కుక్కలు మొరిగినా నా కొడుకు వైఎస్ వారసుడే..

### వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు



న్యూస్ డెస్క్ 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్): కొడుకు వైఎస్ రాజారెడ్డి రాజకీయ అరంగేట్రంపై వైఎస్ షర్మిల మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. 'నా కొడుకు ఇంకా రాజకీయాల్లోకి అడుగే పెట్టలేదు. అప్పుడే వైసీపీకి భయమెందుకు మొదలైందో తెలియడం లేదు. నా కుమారుడికి రాజారెడ్డి పేరుపెట్టిందే నా తండ్రి రాజశేఖర్ రెడ్డి. ఎన్ని కుక్కలు మొరిగినా నా కొడుకు బరాబర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసుడే' అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఇండియా కూటమిలో క్రాస్ ఓటింగ్ చిచ్చు..

### జస్టిస్ సుదర్శన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



న్యూస్ డెస్క్ 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్): ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ అంశం జాతీయ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఎన్డీఏ కూటమి అభ్యర్థి సి.పి రాధాకృష్ణన్ కు 452 ఓట్లు, ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పడ్డాయి. ఎన్డీయే కూటమి వాస్తవ సంఖ్యా బలం కంటే 14 ఓట్లు ఎక్కువ రావడంతో ప్రతిపక్ష కూటమిలో క్రాస్ ఓటింగ్ జరిగిందనే వాదన బలపడుతోంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై విపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్పందించారు. క్రాస్ ఓటింగ్ పై నేను మాట్లాడనని దేశ ప్రజలందరూ చూశారన్నారు.



# కొత్త రైల్వే మార్గాలపై సీఎం రేవంత్ సమీక్ష

- భారత్ ఫ్యూచర్ సిటీ – అమరావతి– బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్వే లైన్ ప్రణాళిక
- హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైలు అవసరం – సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- వికారాబాద్–కృష్ణా, గద్వాల–డోర్నకల్ రైలు ప్రాజెక్టులకు సీఎం పుష్
- పర్యాటక, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా రైల్వే కనెక్టివిటీ అభివృద్ధి చేయాలని ఆదేశం
- కాజీపేట, వరంగల్ రైల్వే అభివృద్ధి – భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచన

న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్): పెండింగ్లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 10 మంది మావోయిస్టులు మృతి..!



న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్): ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ ప్రాంతంలో గురువారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఇప్పటి వరకు పది మంది మృతి చెందినట్లు సమాచారం. ఇందులో ఎన్‌కౌంటర్‌లో మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలియాస్ మోందం బాలకృష్ణ సైతం ఉన్నట్లు సమాచారం. రాయ్‌పూర్ రేంజ్ ఐజీ అమ్రేష్ మిశ్రా ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు.

## ఇచ్చిన ప్రతీ మాటకు కట్టుబడి ఉన్నాం..

### మంత్రి పొంగులేటి ప్రకటన



న్యూస్ డెస్క్ 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్): స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలబడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మంత్రుల నివాస సముదాయంలోని తన నివాసంలో ఈనెల 15 తేదీన కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తదితరులతో కలిసి సమీక్షించారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం : మంత్రి జూపల్లి



న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్): వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, ఏ రైతుకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ లో వరద నష్టం పై అధికారులతో సమీక్షించారు.

# గ్రూప్-1 పరీక్షపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం




- మూల్యాంకనంలో లోపాలేనా? హైకోర్టు ఆదేశాలను సవాల్ చేయనున్న టీజీపీఎస్సీ
- గ్రూప్-1 ఫలితాల రద్దుపై కీలక నిర్ణయం – డివిజన్ బెంచ్‌కి వెళ్తున్న కమిషన్
- 8 నెలల్లో రీవాల్యుయేషన్ లేకుంటే పరీక్షలే మళ్లీ – హైకోర్టు స్పష్టం
- 21 వేల మంది రాసిన గ్రూప్-1 మెయిన్స్, రివ్యూ పిటిషన్‌పై టీజీపీఎస్సీ నమ్మకం
- ఫలితాలపై వివాదం – ఎంపికైన అభ్యర్థులు, పిటిషనర్ల వాదనల మధ్య న్యాయపోరాటం

## ఖర్గే మాటలు చూస్తే నవ్వొస్తుంది..

### అన్ని రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది

న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్): తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని, రాజ్యాంగ నియమాలను ఉల్లంఘిస్తోందని ఆయన ఆరోపించారు. రామచందర్ రావు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ, "మైక్ కూడా ప్రభుత్వంలాగే పనిచేస్తున్నట్టే ఉంది, అప్పుడప్పుడు చెప్పినట్టు వినదు" అంటూ చురకలు అంటించారు.



## వాళ్లు కావాలనే సరఫరా చేయడం లేదు..

### యూరియా పంపిణీపై మంత్రి సీతక్క ఫైర్



న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్): యూరియా కొరత పై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మంత్రి సీతక్క అన్నారు. యూరియా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందన్నారు. కావాలనే బీఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి రోడ్లపై ధర్నా చేయిస్తున్నారని విమర్శించారు. నేడు కామారెడ్డిలో పర్యటించిన ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క.. బీబీపేట, దోమకొండ, భిక్కనూరులో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతిపక్షాలపై ఫైర్ అయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే.. కావాలనే యూరియాను సరఫరా చేయడం లేదని ఆరోపించారు. రైతులను పట్టించుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ పార్టీ బతుకుతుందని విమర్శించారు.

## నిరుద్యోగుల గొంతుకోసిన కాంగ్రెస్ ప్రభుత్వం



న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్): గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు ఆదేశించినట్లు పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్.

## "గొర్రెల స్కామ్‌లో ఈడీ దూకుడు - బాధితులకు నోటీసులు

### 15న విచారణకు హాజరు ఆదేశం



న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్): గొర్రెల స్కామ్ కేసు లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. ఈ కేసు విచారణకు రావాలంటూ బాధితులకు ఈడీ నోటీసులు ఇచ్చింది. ఈనెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలని నోటీసుల్లో ఆదేశించింది. కాగా, గొర్రెల స్కామ్ కేసులో ఇప్పటికే ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది. ఏసీబీ విచారణ ఆధారంగానే ఈడీ సైతం దర్యాప్తు జరుపుతోంది.ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు రూ.2 కోట్లు ఎగవేసిన బ్రోకర్లు ప్రభుత్వ పథకం నిధులు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వారితో అధికారులు సైతం చేతులు కలిపి కోట్ల రూపాయలు పక్కదారి పట్టించారని ఏసీబీ ఆరోపిస్తోంది.

# గ్రూప్-1 పరీక్షపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం

**న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** గ్రూప్–1 పరీక్షపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పుపై అప్పీల్?కు వెళ్లాలని డిసైడ్ అయ్యింది. గ్రూప్1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించేందుకు గురువారం కమిషన్ ప్రత్యేకంగా భేటీ అయ్యింది.

మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్?లో సవాల్ చేయాలని ఈ మేరకు కమిషన్ నిర్ణయించింది. రివ్యూ పిటిషన్ దాఖలు చేయడానికి స్ట్రాంగ్ గ్రౌండ్స్ ఉన్నాయని కమిషన్ అభిప్రాయపడింది. ఈ మేరకు సింగిల్ బెంచ్ తీర్పు కాపీపై టీజీపీఎస్సీ లీగల్ టీం గ్రౌండ్స్ ప్రిపేర్ చేస్తుంది. మరో వారం రోజుల్లోగా పిటిషన్ దాఖలు చేసే ఛాన్స్ ఉన్నట్లు టీజీపీఎస్సీ వర్గాలు వెల్లడించాయి.

గ్రూప్1 మెయిన్స్ ఫలితాలను తెలంగాణ హైకోర్టు రద్దు చేసిన విషయం తెలిసిందే. గతంలో ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ రద్దు చేస్తూ మంగళవారం తీర్పు వెలువరించింది. గ్రూప్ 1 మెయిన్స్ పేపర్లను రీవాల్యుయేషన్ చేయాలని ఆదేశించింది. రీవాల్యుయేషన్ ఆధారంగా ఫలితాలు వెల్లడించాలని టీజీపీఎస్సీకి హైకోర్టు స్పష్టం చేసింది.

రీవాల్యుయేషన్?కు వీలు కాకపోతే పరీక్షలు మళ్లీ నిర్వహించాలని న్యాయస్థానం ఆదేశించింది. రీవాల్యుయేషన్?కు టీజీపీఎస్సీకి హైకోర్టు 8 నెలల డెడ్‌లైన్ విధించింది. 2024 అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరిగాయి. పరీక్షకు మొత్తం 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. మార్చి 10, 2025న గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలను టీజీపీఎస్సీ విడుదల చేసింది.

ఈ క్రమంలో గ్రూప్–1 మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని పరీక్షలు రద్దు చేయాలని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. పరీక్షలు రద్దు చేయవద్దని ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు కూడా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇరువురి పిటిషన్లపై వాదనలు విన్న న్యాయస్థానం మంగళవారం తుది తీర్పు వెల్లడించింది.

గ్రూప్–1 మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని పిటిషన్ దాఖలు చేసిన పిటిషనర్ల తరఫు న్యాయవాదులు హైకోర్టులో బలంగా వాదనలు వినిపించారు. పరీక్షలు పారదర్శకంగా జరగలేదని, మూల్యాంకనంలో లోపాలున్నాయన్నారు. అర్హత లేని వారు మూల్యాంకనం చేశారన్నారు. 21 వేల మంది పరీక్ష రాస్తే కేవలం సుమారు 5 వేల మందివి ఏ ప్రాతిపదికన రీవాల్యుయేషన్ జరిపారని, అడుగడుగునా అవకతవకలు చోటుచేసుకున్నాయన్నారు.

కొన్ని సెంటర్లలో పరీక్షలు రాసిన అభ్యర్థులే ఎంపికయ్యారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన పరీక్షలను రద్దు చేయాలని కోరారు. అయితే.. అభ్యర్థులకు అన్యాయం జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు కమిషన్ తరఫు న్యాయవాది తెలిపారు. మూల్యాంకనంలో సందేహాలున్న చోట రెండు, మూడు సార్లు మూల్యాంకనం జరిగిందన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

## : మంత్రి జూపల్లి



**న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని, ఏ రైతుకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ లో వరద నష్టం పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో 17,496 ఎకరాల్లో 12,775మంది రైతులకు సంబందించి పంటలు నష్టపోయాయని జిల్లా కలెక్టర్ మంత్రికి వివరించారు. వీటితో పాటు ఆర్ అండ్ బీ పంచాయతీ రాజ్, ఐటీడీఏ, మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలకు జరిగిన నష్టం వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వాటిల్లిన నష్టం వివరాల నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. రిమ్స్ ఆసుపత్రి పెండింగ్ పనులను సైతం ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.

ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారుల్లో సంతోషం..

ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలం పిప్పర్వాడలో ఇందిరమ్మ ఇల్లును మంత్రి జూపల్లి కృష్ణారావు లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం లో పాల్గొన్నారు. అనంతరం ఆదిలాబాద్ పట్టణంలోని గాయత్రి గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి సంక్షేమాలకు సంబంధించిన పలు చెక్కులను అందజేశారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఇందులో ఎంపీ గోడం నగేష్,ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ శ్యామల దేవి తదితరులు పాల్గొన్నారు.

# వాళ్లు కావాలనే సరఫరా చేయడం లేదు..

## యూరియా పంపిణీపై మంత్రి సీతక్క ఫైర్

**న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** యూరియా కొరత పై విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మంత్రి సీతక్క అన్నారు. యూరియా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందన్నారు. కావాలనే బీఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి రోడ్లపై ధర్నా చేయిస్తున్నారని విమర్శించారు. నేడు కామారెడ్డిలో పర్యటించిన ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క.. బీబీపేట, దోమకొండ, భిక్కనూరులో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతిపక్షాలపై ఫైర్ అయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే.. కావాలనే యూరియాను సరఫరా చేయడం లేదని ఆరోపించారు. రైతులను పట్టించుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అబద్దాల పునాదులపై బీఆర్ఎస్ పార్టీ బతుకుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పబ్లిక్ లో నుంచి వచ్చారని..ఫార్మ్ హౌస్ లో నుంచి అమెరికా నుంచి వచ్చిన వారు కాదన్నారు. ఈనెల 15న కామారెడ్డిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. బీసీ బిల్లు ఆమోదించాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

మరోవైపు.. రాష్ట్రంలో రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒక్క బస్తా యూరియా దొరికినా మహాభాగ్యం అనుకుంటూ రాత్రి, పగలు క్యూలైన్లలో అన్నదాతలు నిరీక్షిస్తున్నారు. కొన్నిచోట్ల ఓపిక నశించి ఆందోళనలకు దిగుతున్నారు. రైతు వేదికల ఎదుట యూరియా టోకెన్ల కోసం పడిగాపులు కాస్తున్నారు. సకాలంలో యూరియా పంపిణీ చేయకపోవడంతో వ్యవసాయ మార్కెట్ ఎదుట ఆందోళన చేస్తున్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు అరుదైన ఘనత



**న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు అరుదైన ఘనత సాధించింది. ఎయిర్‌పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఏసీఐ) వరల్డ్ ఎయిర్‌పోర్ట్ కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ అక్రిడిటేషన్ ప్రోగ్రామ్‌లో జీఎంఆర్ ఏరో ఆధ్వర్యంలోని కన్సార్టియం జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (జీహెచ్ఐఎల్).. లెవెల్ 4 అక్రిడిటేషన్ పొందింది. ప్రయాణికులు సేవల కోసం గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన ఎయిర్‌పోర్టుల జాబితాలో చేరింది. లెవెల్ 4 అక్రిడిటేషన్ సాధించడం తమ నిబద్ధతకు నిదర్శనమని జీహెచ్ఐఎల్ సీఈవో ప్రదీప్ పాణికర్ పేర్కొన్నారు.

# కొత్త రైల్వే మార్గాలపై సీఎం రేవంత్ సమీక్ష

మొదటి పేజీ తరువాయి



సీఎంతో పాటు ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు.

దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్తో పాటు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్ను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. వికారాబాద్– కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో పాటు గద్వాల–డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. కాజీపేట జంక్షన్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు.

# ఇండియా కూటమిలో క్రాస్ ఓటింగ్ చిచ్చు..

## జస్టిస్ సుదర్శన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ అంశం జాతీయ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఎన్డీఏ కూటమి అభ్యర్థి సి.పి రాధాకృష్ణన్ కు 452 ఓట్లు, ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పడ్డాయి. ఎన్డీయే కూటమి వాస్తవ సంఖ్యా బలం కంటే 14 ఓట్లు ఎక్కువ రావడంతో ప్రతిపక్ష కూటమిలో క్రాస్ ఓటింగ్ జరిగిందనే వాదన బలపడుతోంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై విపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్పందించారు. క్రాస్ ఓటింగ్ పై నేను మాట్లాడనని దేశ ప్రజలందరూ చూశారన్నారు. ఓ న్యూస్ చానల్ తో మాట్లాడిన ఆయన పార్టీల్లో చేరి పదవుల కోసం పాకులాడే అవసరం తనకు లేదన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓట్లు చెల్లకపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు.

బిహార్ ఎన్నికల ముంగిట్లో ఇండియా కూటమిలో కుంపటి:

త్వరలో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న వేళ ఇండియా కూటమిలో క్రాస్ ఓటింగ్ అంశం కూటమి ఐక్యత మరోసారి ప్రశ్నార్థకంగా మారింది. ముఖ్యంగా టీఎంసీ ఆమ్ ఆద్మీని టార్గెట్ చేసింది. ఆర్జేడీ, జేఎంఎం, శివసేన యూబీటీ పార్టీల ఎంపీలపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. విపక్ష కూటమిలో క్రాస్ ఓటింగ్ పై చర్చ జరుగుతున్న వేళ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మనస్సాక్షితో ఓటు వేసిన ఇండియా బ్లాక్ ఎంపీలకు ప్రత్యేక కృతజ్ఞతలు అని కామెంట్ చేయడం పుండుమీద కారం చల్లిన చందంగా మారింది. బిహార్ ఎన్నికల్లో ఓడించడం ద్వారా ఎన్డీయేను దెబ్బకొట్టాలని రాహుల్ గాంధీ పట్టుదలతో ఉన్న నేపథ్యంలో ఇండియా కూటమిలో ఉప రాష్ట్రపతి పోలింగ్ కొత్త చిక్కు తెచ్చి పెట్టినట్లైందనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.

# ఖర్గే మాటలు చూస్తే నవ్వొస్తుంది..

## అన్ని రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది



**న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని, రాజ్యాంగ నియమాలను ఉల్లంఘిస్తోందని ఆయన ఆరోపించారు. రామచందర్ రావు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ, “మైక్ కూడా ప్రభుత్వంలాగే పనిచేస్తున్నట్టు ఉంది, అప్పుడప్పుడు చెప్పినట్టు వినదు” అంటూ చురకలు అంటించారు. ఆయన చేసిన ప్రధాన వ్యాఖ్యలు:

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జరిగిన క్రాస్ ఓటింగ్‌ను చూస్తే ఇండియా కూటమిలో ఐక్యత లేదని తేలిపోయిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగినంత రాజ్యాంగ అవహేళన ఎప్పుడూ జరగలేదని ఆయన విమర్శించారు. గవర్నర్ మాత్రం రెండు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు ఇస్తారని, కానీ స్పీకర్ మాత్రం పిరాయింపుల పైన నిర్ణయం తీసుకోవడానికి గడువు ఉండదా అని కాంగ్రెస్‌ను ప్రశ్నించారు.

యూరియా కృత్రిమ కొరతను కాంగ్రెస్ సృష్టించిందని, రాష్ట్ర ప్రభుత్వమే దీనికి కారణమని తెలంగాణ రైతులకు అర్థమైందని రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణకు అవసరమైన యూరియాను కేంద్రం ఎప్పుడో ఇచ్చిందని, కొద్దిగా ఆలస్యం కావొచ్చు కానీ కొరత లేదని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌లో కుటుంబ తగాదాలు ఉన్నాయని, కానీ బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య తగాదా లేదని అన్నారు. ఓయూకి వెయ్యి కోట్లు ఇస్తానని సీఎం అన్నారని, కానీ ఇప్పుడు ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు కూడా రావడం లేదని ఆరోపించారు.పార్టీలో ఎవరిపైనా వివక్ష లేదని, ఇంకా 650 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన చెప్పారు. పార్టీ కమిటీలో అందరికీ అవకాశం రాలేదని, వారి సేవలను ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటింగ్‌లో పాల్గొంటే, ఉన్న నలుగురు సభ్యులు కూడా ఉంటారో లేదో అనే భయంతోనే బీఆర్ఎస్ ఓటింగ్‌కు దూరంగా ఉందని ఎద్దేవా చేశారు.

# ఎన్ని కుక్కలు మొరిగినా నా కొడుకు వైఎస్ వారసుడే..

## వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కొడుకు వైఎస్ రాజారెడ్డి రాజకీయ అరంగేట్రంపై వైఎస్ షర్మిల మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. ‘నా కొడుకు ఇంకా రాజకీయాల్లోకి అడుగే పెట్టలేదు. అప్పుడే వైసీపీకి భయమెందుకు మొదలైందో తెలియడం లేదు. నా కుమారుడికి రాజారెడ్డి పేరుపెట్టిందే నా తండ్రి రాజశేఖర్ రెడ్డి. ఎన్ని కుక్కలు మొరిగినా నా కొడుకు బరాబర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసుడే’ అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, ఇదిలా ఉంటే వైఎస్ రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారా?.. తల్లికి అండగా ఉండేందుకు రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారా?.. అని సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇందుకు షర్మిల ఇవాళ వెంట కర్నూలు ఉల్లి మార్కెట్‌కు రాజారెడ్డి రావడమే కారణం. అంతేకాదు.. ఇంటి దగ్గర అమ్మమ్మ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్న తర్వాతే రాజారెడ్డి కర్నూలు ఉల్లి మార్కెట్‌కు వచ్చారనే చర్చ జరుగుతోంది. వైఎస్ షర్మిల తనయుడు రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఖాయమంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో కచ్చితంగా అవసరం అయిననప్పుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తారంటూ షర్మిల క్లారిటీ ఇచ్చారు.

# నిరుద్యోగుల గొంతుకోసిన కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది.

గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్టు గ్రూప్–1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నాను.’ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

## 10 మంది మావోయిస్టులు మృతి..!



**న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్ ప్రాంతంలో గురువారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఇప్పటి వరకు పది మంది మృతి చెందినట్లు సమాచారం. ఇందులో ఎన్‌కౌంటర్‌లో మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలియాస్ మోందం బాలకృష్ణ సైతం ఉన్నట్లు సమాచారం. రాయ్‌పూర్ రేంజ్ ఐజీ అమ్రేష్ మిశ్రా ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. గరియాబంద్‌లో భద్రతా దళాలు, నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు జరిగాయని.. ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కొందరు మావోయిస్టులు చనిపోయి ఉండవచ్చని ఐజీ పేర్కొన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలోని పల్లి–బార్సూర్ రోడ్డు ప్రాంతంలో ప్రెజర్ ఐఈడీ పేలుడులో ఇద్దరు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది గాయపడ్డారు. ఈ క్రమంలో తెల్లవారుజాము నుంచి భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. దంతేవాడ పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) గౌరవ్ రాయ్ మాట్లాడుతూ.. మందుపాతరలను నిర్మూలించేందుకు చేపట్టిన ఆపరేషన్ సమయంలో పేలుడు జరిగిందని పేర్కొన్నారు. ప్రెజర్ ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారని.. ఇందులో ఒకరు ఇన్‌స్పెక్టర్ అని పేర్కొన్నారు. బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజబుల్ స్క్వాడ్ టీమ్ జవాన్ గాయపడ్డట్లు చెప్పారు. గాయపడిన ఇద్దరు దంతేవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని.. మెరుగైన వైద్య సంరక్షణ కోసం రాయ్‌పూర్‌కు హెలికాప్టర్ ద్వారా తరలించనున్నట్లు తెలిపారు. గాయపడిన సిబ్బంది సీఆర్పీఎఫ్ 195 బెటాలియన్‌కు చెందినవారని చెప్పారు.

# ఇచ్చిన ప్రతీ మాటకు కట్టుబడి ఉన్నాం..

## మంత్రి పొంగులేటి ప్రకటన

**న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలబడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మంత్రుల నివాస సముదాయంలోని తన నివాసంలో ఈనెల 15 తేదీన కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తదితరులతో కలిసి సమీక్షించారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. అందుకే స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లను బీసీల కోసం కృషి చేస్తుంటే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అడ్డుకుంటుందని సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. కామారెడ్డి వేదికగా ఇచ్చిన బీసీ కులగణన హామీని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో సాధించామని అన్నారు. ఈనెల 15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ చాలా ప్రతిష్టాత్మకమైందని ఈ సభను విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన కార్యాచరణను ఈ సమావేశంలో చర్చించారు

# “గొర్రెల స్కామ్‌లో ఈడీ దూకుడు - బాధితులకు నోటీసులు, 15న విచారణకు హాజరు ఆదేశం”



**న్యూస్ డెస్క్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** గొర్రెల స్కామ్ కేసు లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దూకుడు పెంచింది. ఈ కేసు విచారణకు రావాలంటూ బాధితులకు ఈడీ నోటీసులు ఇచ్చింది. ఈనెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలని నోటీసుల్లో ఆదేశించింది. కాగా, గొర్రెల స్కామ్ కేసులో ఇప్పటికే ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది. ఏసీబీ విచారణ ఆధారంగానే ఈడీ సైతం దర్యాప్తు జరుపుతోంది.

ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు రూ.2 కోట్లు ఎగవేసిన బ్రోకర్లు ప్రభుత్వ పథకం నిధులు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వారితో అధికారులు సైతం చేతులు కలిపి కోట్ల రూపాయలు పక్కదారి పట్టించారని ఏసీబీ ఆరోపిస్తోంది. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు రికార్డులు తయారీ చేశారని.. వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఏసీబీ చెబుతోంది. ఈ కేసులో పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులు ఇప్పటికే అరెస్టు కాగా.. నాటి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీపైనా కేసు నమోదు అయ్యింది. కాగా, బాధితులకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలవడంతో ఈ కేసు వ్యవహారం ఉత్కంఠ రేపుతోంది.

## చలో కొత్తగూడెం లంబాడీల ర్యాలీను జయప్రదం చేయండి



**ఖమ్మం టౌన్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** చలో కొత్తగూడెం లంబాడీల ర్యాలీను జయప్రదం చేయాలని ఎల్ హెచ్ పి ఎస్.రాష్ట్ర కార్యదర్శి కృష్ణా నాయక్ జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ పిలుపు నిచ్చారు. తల్లాడ మండల అధ్యక్షుడు.భూక్య రవి నాయక్ ఆధ్వర్యంలో మల్సూర్ తండా గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా లంబాడి హక్కుల పోరాట సమితి. రాష్ట్ర కార్యదర్శి.గుగులోతు కృష్ణ నాయక్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. ధర్మసోత్ దశరథ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ. ఈనెల 14వ తారీఖున. ఆదివారం కొత్తగూడెంలో జరిగే లంబాడీల ర్యాలీకు ఖమ్మం జిల్లా నుండి వేలాదిమంది లంబాడి బిడ్డలు మేధావులు ఉద్యోగ సంఘాలు భారీ స్థాయిన స్వతహాగా తరలి వెళ్లాలని వారు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ ఉప తెగల మధ్య అనిశ్చిత పరిస్థితిని తెరదించాలి. 1976లో పార్లమెంట్ ఆమోదంతో ఎస్టీ జాబితాలో చేర్చబడ్డ ఉపకులాలు (లంబాడీ, సుగాలి ఎరుకల, యానాది) పేర్లతో కూడిన జాబితాను 17తారీకున సుప్రీం కోర్టులో సమర్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు. ఏనుముల.రేవంత్ రెడ్డి గారి స్పందించి. బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సోయిలేని స్వయం. బాబురావును. టిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి. కాంగ్రెస్ పార్టీలో చేరిన. తెల్లం వెంకట్రావు. కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి లంబాడీల ఆత్మగౌరవాన్ని కాపాడాలని వారు కోరినారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షుడు.భూక్య రవి నాయక్. కల్లూరు మండల అధ్యక్షుడు.బానోతు నందు నాయక్. శీను నాయక్ తావు నాయక్. బాల నాయక్. రాము నాయక్. బద్రు నాయక్. దేవి లాల్ నాయక్. మోహన్ నాయక్ రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేరడలో సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ




**చింతకాని, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖమాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన గొర్రెముచ్చు నవీన్ కు 36,000 రూపాయల పగిళ్లపల్లి ఉప్పలయ్య 22,500 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కును లబ్ధిదారుల్లు అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు కాంగ్రెస్ గ్రామ నాయకులు చెవుల తిరుపతిరావు సిపిఐ గ్రామ నాయకులు షేక్ దస్తగిరి మట్టా రవి సీతారాములు వెంకటరరావు అన్నపురెడ్డి పుల్లయ్య గురవయ్య మట్టా వీధిబాబు ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు లడ్డు ప్రసాదం అందజేత



**హైదరాబాద్ బ్యూరో, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు గణేష్ రియల్ ఎస్టేట్స్ అధినేత కొండపల్లి గణేష్ తమ కమ్యూనిటీలో గణపతి నవరాత్రుల సందర్భంగా రూ. 51, 07,77 లక్షలకు వేలంలో దక్కించుకున్న లడ్డు ప్రసాదం గురువారం అందజేశారు. బంజారా హిల్స్ లోని ఎంపీ రవిచంద్ర నివాసంలో ఆయనను కలిసి ఈ ప్రసాదం అందజేసి, శాలువతో సత్కరించారు. కొండపల్లి గణేష్ తో పాటు బోయినపల్లి కిరణ్, వంశీ తదితరులు ఉన్నారు.

## వికలాంగురాలి కుటుంబానికి అండగా పల్లా కిరణ్



**ఖమ్మం టౌన్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఖమ్మం స్థానిక శుక్రవారి పేటలోషేక్ బేబీ (65 సంవత్సరాలు) జన్మతరహా వికలాంగురాలు, ముస్లిం మైనారిటీకి చెందిన నిరుపేద కుటుంబం. ఇటీవలే అనారోగ్యంతో మరణించిన షేక్ బేబీకి దహన సంస్కారాలకు మరియు కుటుంబ అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం , బియ్యం అందజేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్.

## విద్యార్థినికి భాగం ఫౌండేషన్ ఆర్థిక సాయం



**బోనకల్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** చదువుల్లో రాణిస్తున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు ప్రోత్సాహం అందించడంలో భాగం సేవా ఫౌండేషన్ ఒక అడుగు ముందే ఉంటుంది. ఫౌండేషన్ సేవలను కొనసాగిస్తూ మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సిహెచ్ పూజిత కి బుధవారం ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగం రాకేష్ రూ. 10 వేలు ఆర్థిక ప్రోత్సాహం అందించారు. తల్లిదండ్రులు లేని పూజిత అమ్మమ్మ తాతయ్యల వద్ద ఉంటూ, ఇంటి పనుల్లో చేదోడువాదోడుగా ఉంటూనే క్రమశిక్షణతో చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిందని, భవిష్యత్తులో పట్టుదలతో ఉన్నతమైన చదువులతో తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఏకాగ్రత, అంకితభావంతో చదివితే లక్ష్యాలను సాధించడం కష్టమేమీ కాదన్నారు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెంది చదువులపై మక్కువ చూపే విద్యార్థులకు భాగం సేవ ఫౌండేషన్ భరోసాగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

### ఎస్జిపిఏటి డిమాండ్



**హైదరాబాద్ బ్యూరో, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** గత సంవత్సర కాలంగా ఉద్యోగవిరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని రాష్ట్ర అధ్యక్షులు అర్విణి రాజేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి యంవి నరసింగరావు తెలిపారు. గురువారం నాడుసుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ని దొడ్డికొమరయ్య హాల్లో జరిగిన ఎస్జిపిఏటి సమావేశంలో పెన్షనర్లకు ప్రత్యేక డైరక్టరేట్ ఏర్పాటు చేయాలని, కరువుభత్యం బకాయిలు వాయిదాల పద్ధతి కాకుండా ఏక మొత్తంగా చెల్లించాలని, జూలై2023నుండి పిఆర్సి వర్తింపచెయ్యాలని సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూతీర్మానించిందని రాజేంద్ర బాబు తెలిపారు. సమావేశంలో ముందుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు విరాంమనోహర్ కూర్పుచేసిన “”సమస్యలు-సమాధానాలు””పుస్తకాన్ని సీనియర్ పెన్షనర్ జి శంకరయ్య ప్రారంభించగా, కార్యక్రమంలో ఎఐఎస్పియఫ్ సెక్రటరీజనరల్ సుధాకర్, పూర్వపు సెక్రటరి జనరల్ జి. పూర్ణచంద్రరావు, పెన్షనర్స్జేఏసి సెక్రటరీజనరల్ తులసిసత్యనారాయణ, సంఘ సలహాదారు ఇ నరసింహారెడ్డి, సంయుక్త అధ్యక్షులు జి వీరాస్వామి, వి. ఆర్ దేశ్పాండే తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు వురిమళ్ల సునందకు కీర్తి పురస్కారం



**ఖమ్మం టౌన్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ప్రముఖ రచయిత్రి, కవయిత్రి, ఉత్తమ ఉపాధ్యాయురాలు వురిమళ్ల సునందకు 2024 సంవత్సరానికి గాను తెలుగు యూనివర్శిటీ కీర్తి పురస్కారాన్ని ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేషమైన కృషి చేస్తున్న వారికి ఈ పురస్కారాన్ని అందచేస్తారు. వురిమళ్ల సునంద ఉపాధ్యాయురాలిగా పని చేస్తూనే సాహిత్యంలో రాణిస్తున్నారు. కవయిత్రిగా, రచయిత్రిగా, బాలసాహితీవేత్తగా విశేష కృషిగావిస్తున్నారు. తను పని చేసే ప్రతి పాఠశాలలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తూ సాహిత్యంలో రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. ప్రతి ఏటా తన సోదరి వురిమళ్ల పద్మజ పేరుతో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందచేస్తున్నారు. వురిమళ్ల ఫౌండేషన్‌ను 2019లో స్థాపించి లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక నగదు పురస్కారాన్ని అందచేస్తున్నారు. ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై ఇటీవలనే భద్రాద్రి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఇటు ఉపాధ్యాయ రంగంలోనూ, అటు సాహిత్య రంగంలోనూ విశేష కృషి గావిస్తున్న వురిమళ్ల సునందకు తెలుగు పురస్కారం లభించింది. ఈ మేరకు తెలుగు యూనివర్శిటీ ప్రకటించింది. ఈ నెల 23, 24 తేదీల్లో జరిగే ఉత్సవంలో పురస్కారాన్ని సునంద అందుకోనున్నారు. జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు, కవులు, రచయితలు సునందకు శభాకాంక్షలు తెలిపారు.

## ఎస్జీపిఏటి అధ్యక్షులు గా అర్విణి రాజేంద్రబాబు



**హైదరాబాద్ బ్యూరో, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎస్జిపిఏటి) రాష్ట్ర అధ్యక్షులు గా అర్విణి రాజేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి గా యంవినరసింగరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారనిఎన్నికల అధికారులు యంవిగోనారెడ్డి, జి లచ్చయ్య ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి గా బి. నరసయ్య, సంయుక్త అధ్యక్షులు గా జి. వీరాస్వామి, అదనపు ప్రధానకార్యదర్శి గావి. రాంమనోహర్ ఎన్నికైనారని రాజేంద్రబాబు తెలిపారు. ఈ. నరసింహారెడ్డి, యంవిగోనారెడ్డి,జి లచ్చయ్య, వి. పెంటయ్య, ఏ. మల్లయ్య, రవితాగూర్ లను సలహాదారులు గాను, యం కాంతాబాయి, అబ్రహం, దేశపాండే, పురుషోత్తం, సుధీర్ బాబు, మహేందర్రాజు, నరేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు గాను, వి మేరిఏసుపాదం, యస్. యాదయ్య, వి చక్రపాణి, కేసివెంకటేశ్వర్లు, శ్రీనివాసాచారి, యం రాజేశ్వరరెడ్డి, జె. బిక్షపతి ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహకులు గోనారెడ్డి, లచ్చయ్య తెలిపారు.

## రేపు ఖమ్మంలో సురవరం సంస్మరణ సభ



**ఖమ్మం టౌన్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ సెప్టెంబర్ 13న ఖమ్మంలో జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు లు ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో ఈనెల 13 శనివారం సాయంత్రం నాలుగు గంటలకు సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ జరుగుతుందని ఈ సభకు రైతు సంఘం బాధ్యులు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాలకే ఊపిరిగా నిలిచిన అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్రెడ్డి కి ఘనంగా నివాళులర్పించేందుకు రైతు సంఘం ఆఫీస్ బేరర్స్ కౌన్సిల్ సభ్యులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు ప్రత్యేక బాధ్యత తీసుకుని ఈ సంస్మరణ సభను జయప్రదం చేయాలని వారు కోరారు.

## తగ్గించిన మస్టర్లను పునరుద్ధరించండి

### ఆర్టీసీ యాజమాన్యానికి రీజనల్ జేఏసీ డిమాండ్




**భద్రాచలం టౌన్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భద్రాచలం డిపో కార్మికుల ఆందోళన,సమస్యలను వెంటనే పరిష్కరించాలని,తగ్గించిన మస్టర్ల ను పునరుద్ధరించాలని,కార్మికులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ రీజియన్ వ్యాప్త ఆర్టీసీ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి (జెఎసి) ఆధ్వర్యంలో కార్మికులు అందరూ “ఎర్రబ్యాడ్జీలు” ధరించి విధులకు హాజరయ్యారు. గురువారం ఉదయం మొదటి షిఫ్టు నుండి రీజియన్ లోని ఖమ్మం,కొత్తగూడెం, మధిర,సత్తుపల్లి,భద్రాచలం,మణుగూరు, ఇల్లెందు డిపోలలో భద్రాచలం డిపో డ్రైవర్ ఉద్యోగుల ఆందోళన పరిష్కరించాలంటూ వారికి సంఘీభావంగా ఆందోళనలో పాల్గొన్నారు. రీజియన్ వ్యాప్తంగా అన్ని డిపోలలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర, రీజియన్,డిపో కమిటీల నాయకులు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఖమ్మం డిపోలో జరిగిన ఆందోళనలో జెఎసి నాయకులు పిట్టల సుధాకర్ బూదాటి శ్రీనివాసరెడ్డి నిమ్మటూరి సత్యం, బత్తినేని హనుమంతరావు, పగిళ్లపల్లి నరసింహారావు,గుగ్గిళ్ల రోశయ్య, బేతంపూడి బుచ్చిబాబు,నరసింహ చారి,పద్మా,జ్యోతి,సంధ్యారాణి, ఉమారాణి, నాగవీర, భాస్కర్, లాల్ బీ తదితరులు పాల్గొన్నారు.

## దేవీ శరన్నవరాత్రి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**కొత్తగూడెం, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** చుంచుపల్లి మండల పరిధిలోని రామాంజనేయ కాలనీ పంచాయతీలో గల గాంధీ కాలనీ సాయి గణేష్ దత్త మందిరం నందు నిర్వహించబోయే దేవి శరన్నవరాత్రి మహోత్సవాల ఆహ్వాన పత్రాన్ని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్, భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు కె.వి రంగా కిరణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 14న వనజీవి జీవితంపై పుస్తకావిష్కరణ




**ఖమ్మం టౌన్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** వర్ధమాన రచయిత నరేష్ జిల్లా రచించిన 'విత్తనం నుండి మహావృక్షంగా వనజీవి జీవితం' పుస్తకావిష్కరణ, పరిచయ సభ ఈ నెల 14న ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఖమ్మంలోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో జరుగుతుందని అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వనజీవి రామయ్య జీవిత చరిను నరేష్ జిల్లా పుస్తకంగా మలిచినట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ కవి, కాళోజీ అవార్డు గ్రహీత డాక్టర్ సీతారాం పరిచయం చేయనున్నట్లు తెలిపారు. ప్రముఖ రచయిత, విమర్శకులు సైదులు ఐనాల, ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద, ప్రముఖ సామాజిక వేత్త కడవెంటి వేణుగోపాల్, ప్రముఖ రచయిత వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ, ప్రముఖ కవి నయీమ్ పాషా, ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కరెస్పాండెంట్ ఎం.డి జాఫర్ మతీన్, వనజీవి రామయ్య సతీమణి జానకమ్మ పాల్గొనున్నట్లు తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు, సాహితీవేత్తలు, సాహిత్యాభిలాషులు, సాహిత్య పోషకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# రాజాసాబ్ లో సర్ ప్రైజ్ ఇవ్వబోతున్న ప్రభాస్..



**మూవీ న్యూస్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ప్రభాస్ హీరోగా వస్తున్న ది రాజాసాబ్ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఆ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. జనవరి 9న ఈ సినిమా రాబోతోంది. మారుతి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను హర్రర్ కామెడీ కోణంలో తీసుకొస్తున్నారు. ఇప్పటికే వచ్చిన టీజర్ భారీ రెస్పాన్స్ దక్కించుకుంది. అయితే ఈ సినిమాలో పెద్ద యాక్షన్ సీన్లు, ఒళ్లు హూనం అయిపోయే స్టంట్లు ఏమీ లేవు కాబట్టి.. ప్రభాస్ ఆడుతూ పాడుతూ షూటింగ్ చేస్తున్నాడంట. ఈ క్రమంలోనే ఈ మూవీలో డ్యాన్స్ చేయడానికి డిసైడ్ అయ్యాడని తెలుస్తోంది.

అందుకే మూవీ టైటిల్ సాంగ్ కోసం కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్ ను తీసుకున్నారంట. ప్రస్తుతం సాంగ్ షూటింగ్ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఆ సాంగ్ లో బాగానే స్టెప్పులు వేస్తున్నాడంట ప్రభాస్. గతంలో ఏ సినిమాలో లేనంతగా ఈ సాంగ్ లో ఫాస్ట్ బీట్ స్టెప్పులు వేయబోతున్నాడంట ప్రభాస్. ఆ విషయాన్ని సర్ ప్రైజ్ గా ఉంచి మూవీలో చూపించి ఫ్యాన్స్ ను సర్ ప్రైజ్ చేయాలని చూస్తున్నారంట. ప్రభాస్ అదిరిపోయే డ్యాన్స్ చేస్తే చూడాలని ఫ్యాన్స్ ఎప్పటి నుంచో వెయిట్ చేస్తున్నారు. మొత్తానికి అది కాస్త ది రాజాసాబ్ తో తీరిపోనుందన్నమాట. ఈ మూవీలో ప్రభాస్ డ్యూయల్ రోల్స్ చేస్తున్న విషయం తెలిసిందే.

# ఇలా చెప్పారు అలా చేశారు

**వీధి దీపాల సమస్యపై చాతకొండ గ్రామస్తుల వేడుకోలు**
**వెంటనే స్పందించిన కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి**
**గంటలో వీధి దీపాల సమస్యకు పరిష్కారం**
**ఫౌండేషన్ కోఆర్డినేటర్ రూప్లా ద్వారా పంచాయతీ సెక్రటరీకి అందజేత**
**మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానని కల్పన చౌదరి హామీ**
**కల్పనా చౌదరికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**



**కొత్తగూడెం, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** అధికారులకు, ప్రభుత్వ పెద్దలకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా... వారి సమస్య తీరలేదు. కటిక కారు చీకట్లలోనే సాగుతోంది వారి జీవనం. వీధుల్లో అలుముకున్న చిమ్మచీకట్లో తమ చిన్నారులకు, వృద్ధులకు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న ఆందోళన వారిలో ఉండేది. కొల్లి ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాల గురించి తెలుసుకున్న ఆ గ్రామస్తులు ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరికి తమ సమస్యను విన్నవించారు. వెంటనే స్పందించి గంటల వ్యవధిలోని పరిష్కారం చూపి అందరి మన్ననలు అందుకున్నారు. ఎందుకు సంబంధించి పూర్తి వివరాలకు వెళితే..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ పంచాయతీ పరిధిలో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను ఎవరికి చెప్పిన పట్టించుకోవడం లేదు. దీంతో వినూత్న కార్యక్రమాలతో ప్రజా శ్రేయస్య ధ్యేయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి పాల్వంచ నుండి కొత్తగూడెం వెళ్తున్న సందర్భంలో దర్గా దగ్గర కలిసిన గ్రామస్తులు విషయం తెలియజేశారు. వారి సమస్య తెలుసుకున్నకొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరితక్షణమే స్పందించారు. 36 వాట్స్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్స్ ను అందించేందుకు ముందుకు వచ్చారు. వీధి దీపాల సమస్య గురించి గ్రామపంచాయతీ సెక్రటరీ సంధ్యారాణి వివరించగా, 10 వీధి దీపాలను (36 వాట్స్) కొల్లి ఫౌండేషన్ కోఆర్డినేటర్ రూప్లా నాయక్ ద్వారా సెక్రటరీకి అందజేశారు. అంతేకాకుండా రేగళ్ల తరహాలోనే తమ గ్రామంలో కూడా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి మహిళలకు, యువతులకు టైలరింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. గ్రామాభివృద్ధి, ముఖ్యంగా మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానని కల్పనా చౌదరి హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే స్పందించి వీధిదీపాలు అందించినందుకు పంచాయతీ సెక్రటరీతో పాటు గ్రామస్తులు కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు.



# 'లిటిల్ హార్ట్స్' సినిమాపై అల్లు అర్జున్ ప్రశంసలు




**మూవీ న్యూస్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** చిన్న సినిమాగా వచ్చి టాలీవుడ్‌లో సూపర్ హిట్ అందుకున్న 'లిటిల్ హార్ట్స్' చిత్రంపై అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ప్రశంసలు కురిపించాడు. తాజాగా ఈ సినిమా చూసిన బన్నీ ఈ సినిమాతో పాటు చిత్రయూనిట్‌ని అభినందిస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు.

నిన్న 'లిటిల్ హార్ట్స్' సినిమా చూశాను.. ఎంత సరదాగా నవ్వులు పూయించేలా ఉందో. ఇందులో ఎలాంటి డ్రామా, ఉపదేశాలు లేవు. ఈ సినిమా పూర్తిస్థాయిలో వినోదాన్ని పంచుతుంది అని అల్లు అర్జున్ అన్నారు. అంతేగాకుండా.. ఇది ఒక కొత్త యువ ప్రేమకథ అని చెబుతూ ప్రధాన నటుడు మౌళి అద్భుతంగా నటించారని.. కథానాయిక శివాని నాగరం తన పాత్రలో ఎంతో పద్ధతిగా కనిపించారని ప్రశంసించారు. అలాగే సినిమాలో స్నేహితులుగా నటించిన ఇతర నటీనటుల సహజమైన నటన కూడా ఆకట్టుకున్నాయని అల్లు అర్జున్ తెలిపారు. దర్శకుడు సాయి మార్తాండ్ సాయి పనితీరును.. మరియు సంగీత దర్శకుడు సింజిత్ యర్రమిల్లి అందించిన బ్యూటీఫుల్ సంగీతాన్ని కూడా అల్లు అర్జున్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సినిమా ఇంతటి విజయం సాధించినందుకు చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపాడు.

# ఘనంగా సేవా పక్షం అభియాన్




**కొత్తగూడెం, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని శ్రీ లక్ష్మీ లేక్ వ్యూ ఫంక్షన్ హాల్‌లో సేవా పక్షం అభియాన్ జిల్లా స్థాయి కార్యాశాల గురువారం ఘనంగా నిర్వహించారు. బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యాశాల జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు యాప సీతయ్య, మాజీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్, జిల్లా నాయకులు గొడుగు శ్రీధర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు బడే రమేష్, చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి రతన్ లాల పాసి, చుంచుపల్లి మండల మహిళ అధ్యక్షురాలు జిల్లా స్వప్న, సోప్పరి క్రాంతి, గంట శ్రీను, అన్ని మండలాల మండల అధ్యక్షులు, అన్ని మండలాల యువ మోర్చా అధ్యక్షులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు తదితరులు పాల్గొని కార్యాశాలను విజయవంతం చేశారు.

# నువ్వు యాక్షన్ హీరో అయిపోతావు..

## శివకార్తికేయన్‌పై రజనీకాంత్ ప్రశంసలు



**మూవీ న్యూస్, 11 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** శివకార్తికేయన్‌పై అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రశంసలు కురిపించారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శివకార్తికేయన్ నటించిన 'మదరాసి' ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి ఆదరణ సొంతం చేసుకుంటోంది. తాజాగా ఈ సినిమా చూసిన రజనీ చిత్రబృందాన్ని అభినందించారు. ఈ విషయాన్ని తెలుపుతూ శివకార్తికేయన్ పోస్ట్ పెట్టారు. తాను దైవంగా భావించే తలైవా నుంచి ప్రశంసలు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. "సినిమా బాగుంది. నీ నటన మరో స్థాయిలో ఉంది. అద్భుతంగా నటించావు. మదరాసి నాకు చాలా నచ్చింది. నువ్వు యాక్షన్ హీరో అయిపోతావు. నా దీవెనలు నీకు ఎప్పుడూ ఉంటాయి' అంటూ తన ట్రేడ్‌మార్క్ చిరునవ్వుతో రజనీకాంత్ నన్ను ప్రశంసించారు. నా దైవం నుంచి అభినందనలు అందుకోవడం ఆనందంగా ఉంది" అని శివకార్తికేయన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇక ఈ సినిమా విడుదలైన అనంతరం కోలీవుడ్ సినీ ప్రముఖులు దీన్ని ప్రశంసిస్తూ ఎక్స్ వేదికగా చిత్రబృందానికి అభినందనలు తెలిపారు. దర్శకుడు శంకర్, లింగుస్వామి 'మదరాసి'పై రివ్యూ ఇచ్చారు.